క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

తలకొండపల్లి: మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పర్యటించనున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శంకర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు తలకొండపల్లి నుంచి ఆమనగల్లు రోడ్డు పనులను ఎమ్మెల్యే పర్యవేక్షించనున్నారని ఆయన తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎంపీటీసీ సభ్యులు, బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవ్వాలని ఆయన కోరారు.

లయన్స్ క్లబ్ సభ్యుల ఉదారత


లక్ష్మయ్యకు తోపుడు బండి అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

తుర్కయంజాల్: కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న లక్ష్మయ్యకు లయన్స్ క్లబ్ ఆఫ్ రాగన్నగూడ సభ్యులు సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. సోమవారం ఆయనకు తోపుడు బండిని కొనుగోలు చేసి అందించారు. దీంతో ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మర్రి అంజిరెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, దాసరి సుధాకర్‌రెడ్డి, జూపల్లి వెంకటేశ్వరరావు, సామ అల్వాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న రేణురెడ్డి, తదితరులు

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన లింగమ్మకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.21వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. రైతుసంఘం నాయకుడు రేణురెడ్డి సోమవారం బీఆర్‌ఎస్ వర్కింగ్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాములు, పవన్, గురువయ్య, రాజశేఖర్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని సుద్దుగుట్టతండాకు చెందిన యువకులకు సోమవారం క్రికెట్ కిట్ అందజేశారు. ఈ కిట్‌ను బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో అందజేసినట్లు పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో సుభాశ్, శివకుమార్, సుమన్, సతీశ్, నాగిరెడ్డి, నరేందర్,రాజు,కల్యాణ్, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

పేదింటి నిర్మాణానికి ఉప్పల ట్రస్టు చేయూత

తలకొండపల్లి: నిరుపేదల ఇంటి నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ చేయూతనందిస్తున్నారు. మండల పరిధిలోని ఇర్విరాయిపల్లిలో 27మంది పేదలకు ట్రస్టు ఆధ్వర్యంలో ఇళ్లు నిర్మిస్తున్నారు. సోమవారం రాసులపల్లి అంతయ్య ఇంటి నిర్మాణం కోసం ట్రస్టు సభ్యులు సిమెంట్, స్టీల్, ఇసుక, ఇటుక, తదితర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉప సర్పంచ్ అజీజ్, వెంకటేశ్, రాజు, శంకరయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి


మురుగు కాల్వ పనులు పరిశీలిస్తున్న కౌన్సిలర్ రాధమ్మ

ఆమనగల్లు: మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ కమటం రాధమ్మ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులోని బీసీ కాలనీ, సంకటోనిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి మంజూరైన రూ.10 లక్షలతో నిర్మిస్తున్న మురుగు కాల్వ నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌తో కలిసి రాధమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, ఖాదర్, జంగయ్య, ఆంజనేయులు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?

- ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు
- మీరేం చేస్తున్నారంటూ ఇరిగేషన్ అధికారుల ఆగ్రహం
- రసాభాసగా మారిన సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నర్మద

మంచాల: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ నర్మద అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు కబ్జాఅవుతున్నాయని.. ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు ఇరిగేషన్ అధికారులు జవాబు ఇవ్వకపోగా మీరేం చేస్తున్నారంటూ ఎదురు ప్రశ్నించారు. దీంతో ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటూ సమస్యలు పరిష్కరించకపోగా బాధ్యతారహితంగా మాట్లాడుతారా అని నిలదీశారు. దీంతో సమావేశం రసాభాసగా మారింది. కాగజ్ ఘట్ గ్రామంలో అల్లిచెరువు పూర్తిగా కబ్జాకు గురవుతోందని సర్వే చేసి చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలని ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలకు ఎఫ్‌టీఎల్ గుర్తించాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. దీంతో జోక్యం చేసుకున్న ఎంపీడీఓ శ్రీనివాస్ ప్రజాప్రతినిధులకు సర్దిచెప్పారు. ‘మిషన్ భగీరథ’తో గ్రామాల్లో సరిపడా నీటిని సరఫరా చేయడం లేదని ఆరుట్ల సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మంచాల సర్పంచ్ జగన్‌రెడ్డి ఆరోపించారు. నెలలో రెండు, మూడు సార్లకు మించి భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని చీదేడ్ సర్పంచ్ రామాకాంత్‌రెడ్డి అన్నారు. ప్రజలకు జనవరి మాసం రేషన్ నేటికీ అందలేదని ఆరుట్ల సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. పేదలకు బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించాలని జాపాల ఎంపీటీసీ సభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. గ్రామాల్లో ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని సర్పంచ్‌లు రమాకాంత్‌రెడ్డి, పాండు ఆర్టీసీ డీఎం రమేశ్‌ను కోరారు. ఆరుట్ల నుంచి ఎన్టీఆర్ నగర్ రైతు బజార్ మీదుగా మలక్‌పేట్ వరకు ప్రత్యేకంగా రైతు బజారు బస్సు నడిపించాలని సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, శ్రీనివాస్ కోరారు. ఉపాధిహామీ పథకం కింద కూలీ పని దినాలతో పాటు దినసరి కూలీ రూ.500కు పెంచాలని చెన్నారెడ్డి గూడ ఎంపీటీసీ సభ్యురాలు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రజాప్రతినిధులు కోరారు. 2023–24 సంవత్సరం ఉపాధిహామీ పథకం కింద 4,51,990 పని దినాలకు రూ.32.52కోట్లు బడ్జెట్ ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీయస్ చైర్మన్ పుల్లారెడ్డి, తహసీల్దార్ అనిత, సీడీపీఓ శాంతి శ్రీ , వైస్ ఎంపీపీ రాజేశ్వరి, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి

కడ్తాల్: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం వారు మండల కేంద్రంలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.7.5లక్షలతో నిర్మించనున్న మార్కెట్ కమిటీ నిఘా కేంద్రాన్ని, రూ.కోటితో కడ్తాల్ నుంచి గుర్లకుంటతండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రూ.35లక్షలతో నిర్మించనున్న మిషన్ భగీరథ వాటర్‌ట్యాంకు నిర్మాణానికి, రూ.5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన, భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరి, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, తులసీరాం, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరామ్‌నాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షులు వీరయ్య, పద్మనర్సింహ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, ముత్యాలు, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ మధుసూదనాచారి, ఏఈలు పరమేశ్, నిఖిల, మార్కెట్ కమిటీ కార్యదర్శి సరోజ, శంకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్: బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

సంక్షేమ పథకాల అమలులో ఆదర్శం

ఆమనగల్లు: సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని రైతువేదిక భవనంలో సోమవారం ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ గిరియాదవ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ నిట్టి నారాయణ, టీఆర్‌ఎస్ మున్సిపల్ కన్వీనర్ పత్యానాయక్, తహసీల్దార్ జ్యోతి, కౌన్సిలర్లు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల: వచ్చే ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెన్నారెడ్డిగూడ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్‌ఎస్ పాలనతో విసిగిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో మాజీ సర్పంచ్ చీమల జంగయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు లాలు నాయక్‌తో పాటు 60మంది వరకు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రేమాకర్‌రెడ్డి, బుగ్గరాములు, గణేశ్, రాజు, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

ప్రతిభను వెలికితీసేందుకే పోటీలు

పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికితీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని గడ్డమీది తండాలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తే జాతీయస్థాయికి ఎదుగుతారన్నారు. పాఠశాల స్థాయినుంచే విద్యార్థులు చదువుతో పాటు, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడాకారులకు స్వచ్ఛంధ సంస్థలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రోత్సాహం అందించి వారిలోని ప్రతిభను వెలుకి తీసేందుకు సహకరించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అధిక మొత్తంలో నిధులు కేటాయించి మరింత ప్రోత్సాహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండునాయక్, ఉప సర్పంచ్ రమణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాట నర్సింహ, నాయకులు జవహర్‌లాల్, పంత్యానాయక్, సురేశ్, రవి, కిషన్, లచ్చు, రాంజీ తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్: క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

క్రీడలతో నూతన పరిచయాలు

తలకొండపల్లి: క్రీడలతో ఆరోగ్యంతోపాటు నూతన పరిచయాలు ఏర్పడుతాయని ఐక్యత ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని మెదక్‌పల్లిలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ విభాగం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణా ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పోటీలతో గ్రామీణ క్రీడకారుల నైపుణ్యాలను వెలికితీయవచ్చు అన్నారు. అనంతరం క్రీడాకారులకు వరప్రసాద్‌రెడ్డి క్రీడాకారులకు టీషర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్‌రెడ్డి, క్రీడాకారులు, యువకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


తలకొండపల్లి: మెదక్‌పల్లిలో క్రీడాకారులకు టీషర్టులు అందజేసిన వరప్రసాద్‌రెడ్డి

ప్రతిభకు పేదరికం అడ్డుకావద్దు

- వీఆర్‌వన్ ఫౌండేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వరరెడ్డి
- నిరుపేద విద్యార్థినికి రూ.50వేల చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

మంచాల: ప్రతిభకు పేదరికం అడ్డుకావద్దని వీఆర్‌వన్ ఫౌండేషన్ అధ్యక్షుడు కుకుడాల వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్‌కే.భిక్షపతి అన్నారు. ఉన్నత విద్యకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నిరుపేద విద్యార్థినికి ఫౌండేషన్ సభ్యులు రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. మండల పరిధిలోని తాళ్లపల్లిగూడ గ్రామానికి చెందిన ఏర్పుల నర్సింహ కూతురు హిందూమతికి ఎంట్రెన్స్ పరీక్షలో 1200 ర్యాంకు వచ్చింది. బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ కోర్సుకు 1150 ర్యాంకు వరకే సీట్లు కేటాయించడంతో ఆమె నిరాశకు గురైంది. దీంతో ఆమెకు మేనేజ్‌మెంట్ సీటు ఫీజు చెల్లించేందుకు రూ.50వేల చెక్కును ఫౌండేషన్ నుంచి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి, భిక్షపతి మాట్లాడుతూ.. చదువుతోనే మార్పు సాధ్యమన్నారు. ప్రతిభ కలిగిన పేదలకు ఫౌండేషన్ నుంచి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డి లచ్చిరెడ్డిదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం: పీఆర్టీయూ టీఎస్ 2023 టేబుల్, వాల్ క్యాలెండర్స్, డైరీలను సోమవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. మండల పరిధిలోని 54 ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ డైరీ, క్యాలెండర్లను పంపిణీ చేసినట్లు సంఘం మండల అధ్యక్షుడు పర్కాల పరమేశ్, ప్రధాన కార్యదర్శి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, గోవర్ధన్, యాదగిరిరెడ్డి, ప్రశాంత్, శ్రీను, అచ్చిరెడ్డి, బాలికల పాఠశాల టీచర్లు సుప్రియ, గిరిజ, బబ్లీ, పద్మావతి పాల్గొన్నారు.

యాచారం ఎమ్మార్సీ ప్రాంగణంలో..

ఇబ్రహీంపట్నం: యాచారం ఎమ్మార్సీ ప్రాంగణంలో పీఆర్టీయూటీఎస్ 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈఓ వెంకట్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎం.మహేశ్‌యాదవ్, బోజయ్య, యాదగిరి, రాజేందర్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడికి సన్మానం


వెంకటేశ్‌ను సన్మానిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఆమనగల్లు: మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా నియమితులైన కోట్ల వెంకటేశ్‌ను ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేశ్, ఆమనగల్లు మున్సిపల్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరంజన్‌గౌడ్, సయ్యద్ ఖలీల్, వెంకటేశ్, శంకర్, రమేశ్, శివకుమార్, ప్రసాద్, నరేందర్, ఆనంద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయులుగౌడ్‌కు శుభాకాంక్షలు

ఆమనగల్లు: రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆంజనేయులుగౌడ్‌ను సోమవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో ఆందజనేయులుగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పెద్దాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు రాజశేఖర్, సాయినాథ్‌రెడ్డి తదితరులున్నారు.


ఆంజనేయులుగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

బాధితులకు ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని బీసీ కాలనీకి చెందిన మహంకాళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన రూ.3 వేలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జగన్, మహేశ్, వెంకటేశ్, లక్ష్మీనారాయణ, దాసు, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

మండల పరిధిలోని పోలెపల్లికి చెందిన సరోజనమ్మ ఇటీవల మృతి చెందింది. దీంతో మృతురాలి సభ్యులను సోమవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, కృష్ణయ్య, యాదయ్య, భాస్కర్, సత్యనారాయణ, సురేశ్, తిరుపతయ్య, వెంకటయ్య, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించండి

ఎన్‌ఎస్‌యూఐ నాయకుడు ఫరీద్

ఆమనగల్లు: పట్టణంలోని బస్టాండ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా నాయకుడు ఫరీద్ కోరారు. బస్టాండ్ ఉన్నత పాఠశాలను సోమవారం ఎన్‌ఎస్‌యూఐ నాయకులు సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫరీద్ మాట్లాడుతూ శిథిలావస్థకు చేరిన భవనంలో తరగతులు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. పాఠశాలలో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పాఠశాలలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేదంటే ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ నాయకులు మహేశ్, బాలకృష్ణ, లక్ష్మణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’ను విజయవంతం చేద్దాం

తుర్కయంజాల్: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవతం చేద్దామని మున్సిపల్ కమిషనర్ ఎంఎస్‌ఆర్.జ్యోతి సూచించారు. ఈ నెల 18నుంచి ఏప్రిల్ 6వరకు 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోందని, అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. సోమవారం ఆమె మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి కంటి వెలుగు కార్యక్రమం షెడ్యూల్ విడుదల చేశారు.


తుర్కయంజాల్: షెడ్యూల్ విడుదల చేస్తున్న కమిషనర్ జ్యోతి, తదితరులు

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పరీక్షలు

ఆమనగల్లు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమనగల్లు ఎంపీపీ అనిత కోరారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచ్ అమర్‌సింగ్, మంజుల, ఎంపీటీసీ సభ్యురాలు మంగమ్మ, ఎంపీడీఓ ఫారూఖ్ హుస్సేన్, ఎంపీఓ శ్రీలత, ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డా.పరిక్షిత్, ఏఈ కృష్ణయ్య పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తి చేయండి

కడ్తాల్: కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, ఆశ, అంగన్వాడీ కారకర్తలకు సోమవారం అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ.. 18 నుంచి ప్రారంభించనున్న ఈ కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దశరథ్‌నాయక్, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంపీఓ మధుసూదనాచారి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మోత్యానాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అనుకూల ప్రదేశాల్లో ఏర్పాటు చేయండి

మాడ్గుల: ఈ నెల 18నుంచి నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఎంపీపీ పద్మారెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమం ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్యసిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో కంటి పరీక్షలకు అనుకూలమైన ప్రదేశాలు, భవనాలను గుర్తించి అక్కడ కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు కంటి వెలుగు కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాఘవులు, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఆమనగల్లు: మాట్లాడుతున్న ఎంపీపీ అనిత

వంద రోజులపాటు ‘కంటివెలుగు’

ఇబ్రహీంపట్నం: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ కృపేశ్, వైఎస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వంద రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది కంటి వెలుగుపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాంవిజయ్, సీడీపీఓ శాంతిశ్రీ, ఎంపీఓ లక్ష్మతినాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఏపీఎం, ఐసీడీఎస్, ఐకేపీ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: అవగాహన సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి

రోజుకు 300మందికి పరీక్షలు

తలకొండపల్లి: కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ నిర్మలాగౌడ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైద్య సిబ్బందితో కంటి వెలుగు కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. మండల పరిధిలో రెండు వైద్య బృందాల ఆధ్వర్యంలో రోజుకు 300మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీకాంత్, వైద్యులు కల్పన, సైదమ్మ, స్నేహ, ఎంపీఓ రఘు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు అభినందనలు


చంద్రయ్యను సన్మానించిన బీఆర్‌ఎస్ నాయకులు

ఇబ్రహీంపట్నం: వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఏర్పుల చంద్రయ్యను బీఆర్‌ఎస్ నేతలు సోమవారం సన్మానించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బుగ్గరాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మైసయ్య, ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్ తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.